# పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
## ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి నవంబర్30(ప్రజా జ్యోతి)** పేద ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణం లోని నేతాజీ రోడ్ లో గల నీరుకొండ రాంబాబు,ఉషా కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఆదివారం ఇంటి నిర్మాణం పూర్తి అయిన

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 1 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5






## చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి...
# సమగ్ర ఏర్పాట్లు చేయాలి

- అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు,నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి
- గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి ,ప్రజాజ్యోతి :** స్థానిక డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంలో, ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు.సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు.తరువాత యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. పత్రికా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, భూగోళ శాస్త్రాలు,సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ అనుభవాన్ని గుర్తుచేస్తూ,జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా

మిగతా 2 లో...

# జమలాపురం సర్పంచిగా తుళ్లూరు నిర్మల కుమారి ఏకగ్రీవ ఎన్నిక



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** జమలాపురం గ్రామ సర్పంచ్ గా తుళ్లూరు నిర్మల కుమారి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, టిడిపి, వైఎస్సార్సీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్, అన్ని పార్టీలు అఖిలపక్షం బలపర్చిన స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీవంగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధిలో మునుపెన్నడు జరగనే రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని గ్రామంలో ఉన్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చేపడతానని ముఖ్యంగా విద్య వైద్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అభివృద్ధిలో భాగంగా జమలాపురం గ్రామాన్ని ఖమ్మం జిల్లాలోని ఉన్నత స్థానంలో నిలుపుతానని ఆమె పేర్కొన్నారు సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నిర్మల కుమారిని గ్రామ పెద్దలు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు

# ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ మాలోత్ భార్గవి

- రఘునాథపాలెంలో బోనీ కొట్టిన సర్పంచ్ అభ్యర్థి



**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** మండలం మంగ్యా తండా. మాలోత్ భార్గవి గారిని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ మాలోత్ భార్గవి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ లో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ పంచాయతీ ఎన్నికల ఇన్చార్జి వర్యులు పైడిపల్లి సత్యనారాయణ,ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ మాలోత్ భార్గవి,రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాలోత్ బాల్ సింగ్ , బాధవత్ గోప,బానోత్ కిషన్, భూక్యా భీమా,అంగోత్ వెంకన్న, భానోత్ భాస్కర్,భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

తరువాత గృహప్రవేశానికి ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె పూర్తయిన ఇంటిని లాంచినంగా ప్రారంభించారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ కాలంలోనే నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాపాలనలో, సంక్షేమ,అభివృద్ధి పథకాలతో ముందుకు నడిపిస్తున్నారని అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్, వంగరి రాకేష్,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,చల్లగుండ్ల కృష్ణయ్య,దూదిపాళ్ల రాంబాబు,రామారావు,మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

- బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచి అభ్యర్థి గాఎండి సలీమా



**ముదిగొండ నవంబర్ 30(ప్రజా జ్యోతి)** మండలం పరిధిలోని న్యూ లక్ష్మిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి సుమారు 20 మంది మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ నాయకులు బంకా మల్లయ్య సమక్షంలో చేరారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పినారు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన గ్రామ సీనియర్ నాయకులు రెహమాన్ మరియు బాబు వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారు ఎండి కాసింబాబు ఎండి సలీమా ఎండీ అబ్దుల్ అజీజ్ ఎండి సాజిదా ఎండి హాసిజ్ ఎస్కే సన ఎండి నజీర్ ఎండి ఎండి సమీర్ అహ్మద్ ఎండి సూపియాన్ వజ్రమ్మ పల్లె పొంగునాగేశ్వరావు భద్రయ్య బుయ్య వెంకన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాన బాలకిరణ్ మొరపాపారావు నబీసాబ్ నక్కల కోటయ్య ఎర్రగడ్డ ఉపేందర్ బాలయ్య పొడుగు శ్రీను తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి వివరించారు. ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా,అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన,పదేళ్లు భారత ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని,మంత్రివర్గం మరియు అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు.పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుత్ పతి కేంద్రాలను తొలగించి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అలాగే కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం 420 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని పేర్కొన్నారు.మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి



ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు, సింగం భూపాలం, అశ్వరావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.దీని ద్వారా వైరా,సత్తుపల్లి,మధిర,అశ్వరావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయని చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందు, హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం,మణుగూరు,ఏటూరునాగారం,చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు . ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట రాజమహేంద్రవరం నాగపూర్,అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్లు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ,పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్ కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తరువాత ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని,బాధ్యతల అప్పగింపును మంత్రి కి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు,ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ పరిశోధనల వంటి రంగాల్లో దేశస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అధికారులు అత్యంత క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పర్యటన సజావుగా సాగేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజల ప్రతిష్ఠకు తగిన విధంగా అత్యుత్తమంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పర్యటన విజయవంతం చెయ్యాలని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కొత్తగూడెం ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా మోదుగు బాలకృష్ణ..



తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట(రెడ్డిగూడెం)గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సామాజిక సేవకులు, బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పోటీ చేయనున్నారు. సర్పంచ్ పదవి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఆయన పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. స్వగ్రామానికి చెందిన బాలకృష్ణ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా అంచెలంచెలుగా ఎదిగారు. వాటితోపాటు స్వచ్ఛంద సంస్థలు స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు, నిరుపేదలకు, అట్టడుగు వర్గాల వారికి సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో తల్లాడ మండల వ్యాప్తంగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్ల పంపిణీ చేపట్టి సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా దూసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్వగ్రామానికి సేవ చేయాలనే తలంపుతో ఆయన బరిలో ఉండనున్నట్లు తెలిసింది. ఈ మేరకు డిసెంబర్ మూడో తేదీన ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ మద్దతు సర్పంచిగా బరిలో ఉంటున్నానని, ప్రజలందరూ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సాయంగా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా బాలకృష్ణ తెలిపారు.

## యువత సేవాభావం కలిగి ఉండాలి ఏసిపి వసుంధర ఐపీఎస్

- మనీషా వైద్య ఖర్చులకు 45వేలు ఆర్థిక సహాయం
- యువ భారత శక్తి సభ్యులను అభినందించిన ఏసిపి



**సత్తుపల్లి నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** యువత సేవాభావం కలిగి ఉండాలని కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్ అన్నారు. మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన నక్కా మనీషా గత కొద్ది రోజుల నుంచి వెన్నుపూస సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. నిరుపేదలకు అవడంతో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. యువభారత శక్తి సభ్యులు సోషల్ మీడియా ద్వారా రూ.. 45వేలు రూపాయలను ఫండింగ్ చేసినారు. ఆ డబ్బులను ఆమె వైద్య ఖర్చులకు ఇచ్చే విధంగా కల్లూరు ఏసిపి ఆధ్వర్యంలో వారి అన్న అయిన లక్ష్మణ్ చేతికి ఆదివారం ఎసిపి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం ఒక వరం అని, యువభారత శక్తి సభ్యులను అభినందించారు. వారు ఎప్పటినుంచో చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, యువతలో కూడా ఇంత సేవ సర్వీస్ ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు. సభ్యులు సోషల్ మీడియాలో అవేర్నెస్ పెంచే విధంగా మంచి గురించి పబ్లిసిటీ చేయాలని, భవిష్యత్తులో ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేసి,అందరికి ఆదర్శంగా నిలబడాలని సూచించారు. ఆమె వెంట యువభారత శక్తి ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# ఖమ్మంలో డిసెంబర్ 1న జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమం

- మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్య
- వర్ధంతి జయప్రదం చేయండి
- రావుల హనుమంత రావు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కృష్ణన్న ముదిరాజ్ వర్ధంతి సభ గోడ పత్రికలు ఆవిష్కరణ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఘనంగా నిర్వహించింది.గోడ పత్రికలు ఆవిష్కరణ అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంత రావు ముదిరాజ్ మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో పోలీస్ కృష్ణయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సర్వీసులో ఉండి ఆయన కుటుంబాన్ని కూడా ఆలోచించకుండా తెలంగాణ వస్తదో రాదో అనే ఆందోళనతో ప్రాణాన్ని బలిదానం ఇచ్చి తెలంగాణ ఉద్యమానికి మరింత ఊపిరి పోసిన కృష్ణ కృష్ణయ్య ముదిరాజ్ త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో విగ్రహావిష్కరణ చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్యాంక్ బండ్లపై పోలీస్ కృష్ణయ్య విగ్రహాల ఆవిష్కరణ చేయాలని, వర్ధంతి, జయంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.బిసి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ములకలపల్లి సంగమేశ్వర రావు మాట్లాడుతూ. పోలీస్ కృష్ణయ్య త్యాగాలను గుర్తించి , జన్మించిన కామారెడ్డి జిల్లాకు పోలీస్ ష్ణయ్య జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కార్యక్రమలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పిట్టల రాంబాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహాయ కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్ ,ఎరకల రమేష్ ముదిరాజ్, యూత్ నాయకులు తవడ బోయిన కృష్ణ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు లింగన్న బోయిన సతీష్ ముదిరాజ్, వెంగంపల్లి సురేష్ ముదిరాజ్, అంగన బోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయిన కోటి ముదిరాజ్, తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## సోదర భావంతో మసీదుకు ఆహ్వానించిన ముస్లిం సోదరులు

- మసీదును సందర్శించన అన్యమతస్తులు
- మసీదుకు రండి మసీదుని సందర్శించండి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ శాఖ, ముతవల్లి జామా మస్జీద్ సముక్త ఆధ్వర్యంలో ఆదివారం అన్యమతస్తులను ఆహ్వానించి కమాన్ బజార్ లోని జామియా మసీదు కి రండి,మసీదును సందర్శించండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంట నుండి రెండింటి వరకు కమాన్ బజార్ లోని హిందూ సోదరులను, క్రైస్తవ సోదరులను ప్రేమపూర్వకంగా మసీదుకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మసీదును చూపించి నమాజ్ ఆచరణ విధానం ,వుజూ చేసే విధానాన్నివివరించడం జరిగింది.ఈ సందర్భంగా సందర్శకులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సందర్శకులు ఈ వినూత్న కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలా మసీదును సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో సోదర భావం మతసామరస్యం పెంపొందడంతోపాటు అపార్ధాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ ,నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్,వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,జామా మస్జద్ బాధ్యులు మ హేమూద్ ,హంజా, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం,ఐట రీజనల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,ఫయాజ్,షేక్ ఇలియాస్,నజముద్దిన్ ,అబ్దుల్ రజాక్,గౌస్,ఎజాజ్, యాసర్ అహ్మద్,గఫూర్, కబీర్ ఖాన్,ముస్లిమేతర సోహుదర్లు పాల్గొన్నారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సహాకారంతో నడక సాధకులకు ఉచిత బిపి,షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించి ఆరోగ్య అవగాహన కలిగించిన డాక్టర్లు లైన్స్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామనాధం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ. నేటి సమాజంలో ప్రతి మనిషి ఏదోక అనారోగ్య సమస్యతో ముఖ్యంగా బిపి, సుగర్ లాంటి సమస్యలుతో సతమతమవుతున్నారని అనారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం నడక మరియు యోగా వంటి ఆసనాలు వేయడం సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నిరంతరం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదోక కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని ఈరోజు ఉదయం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో నడక సాధకులు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ దుర్గ నాగేశ్వరావు,డాక్టర్ ఏ.రాంబాబు,గోవర్ధన్ విశ్వేశ్వరరావు లతో పాటు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల కమిటీ సభ్యులు విజయ్,దామోదర్ రెడ్డి ,వెంకట్ బాబు,షఫీ,నరసింహారావు,మంద వెంకటేశ్వర్లు మురళీ, రమా శేఖరం,సబిత,సావిత్రి,కళావతి,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెవులు కుట్టు,పుట్టినరోజువేడుకలో చిన్నారులను ఆశీర్వదించిన వాలబోయిన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం ఉదయం 58వ డివిజన్,గాయత్రి నగర్ వాస్తవ్యులు ఆంగోతు లక్ష్మణ్ నాయక్ శాంతి దంపతుల ముద్దుల మనవరాలు తేజ శ్రీ కి చెవులు కుట్టు వేడుక కు, మనవడు జై సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకకు హాజరై లక్ష్మణ్ మనవరాలు, మనవడని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని ముదిరాజ్ చిన్నారులను ఆశీర్వదించిన వారిలో 58వ డివిజన్ ప్రముఖులు మరియు పెద్దలు ఏటుకూరి కోటేశ్వరరావు, అక్కినపల్లి రామకృష్ణ, వంగాల సతీష్,నాగండ్ల రామయ్య, అజ్మీర రవి,విరండి విశ్వనాథ చారి, పెడేటి రమేష్, ఏలూరి వరప్రసాద్,యరకల శంకర్, భానోత్ వీరన్న, జంగం నాగరాజు,యల్లం సాంబశివరావు తదితరులు ఉన్నారు.



## పోలిశెట్టి గూడెం గ్రామపంచాయతీలో తొలి నామినేషన్...

- BSP పార్టీ బచ్చలకూరి బాలరాజు...



**ప్రజా జ్యోతి ఖమ్మం రూరల్ :** ప్రతిష్టాపకంగా జరుగుతున్న స్థానిక ఎలక్షన్లో బహుజన్ సమాజ్ పార్టీ సర్పంచి అభ్యర్థి బచ్చలకూరి బాలరాజు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది, అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలిశెట్టి గూడెం గ్రామ పంచాయతీ లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనిచివేత అవినీతి అక్రమాలపై సామాన్య ప్రజలను విసిగించడం సహించలేక భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ ,సమానత్వం సామాన్య ప్రజలందరికీ తెలియజేయాలని దృఢ సంకల్పంతో యువతలో చైతన్యం కల్పించాలని దృఢ నిశ్చయంతో గ్రామంలో మార్పు తేవాలనే ఆలోచనతో గ్రామపంచాయతీ సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగినది . బడుగు బలహీన వర్గాలకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటదని పోలిశెట్టి గూడెం ప్రజలు కచ్చితంగా నన్ను ఆదరిస్తారని, నమ్మకం వారిపై ఉందని అనేక సంవత్సరాలుగా పోలిశెట్టి గూడెం అభివృద్ధిలో వెనకబడి ఉందని పోలిశెట్టి గూడెం అభివృద్ధి బీఎస్పీ ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు ఈ ఈ కార్యక్రమంలో BSP జోనల్ ఇంచార్జ్ కర్రీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాల నాగరాజు, పాలేరు ఇన్చార్జ్ బుర్ర ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బచ్చలకురి వెంకటేష్, శశి కుమార్, పుట్టపర్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో తెదేపా ముఖ్య నాయకుల సమావేశం..

- తల్లాడ సర్పంచ్ బరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొమ్మినేని రామయ్య..



**తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణానికి చెందిన కొమ్మినేని. రామయ్య తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేయనున్నారు. ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో తెదేపా మండల కమిటీ నిర్ణయించారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కేతినేని. హరీష్,టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క. క్రిష్ణర్జున్,టీడీపీ నాయకులు నారపోగు. ప్రసాద్,కొమ్మినేని. సత్యనారాయణ, గుంటుపల్లి. మ హేష్, తుమ్మలపల్లి. రామారావు, పమ్మి. వెంకట చారి. చల్లా. నాగయ్య పాల్గొన్నారు.

## నా బిడ్డకు సాయం చేసి ప్రాణం పోయండి..

- ప్రాణాప్రాయంతో కొట్టుమిట్టాడుతున్న కూతురిని కాపాడాలని తల్లి వేడుకోలు..




**తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తన కూతురు ప్రాణాంతకరమైన వ్యాధితో బాధపడుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తే నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చునని ఓ తల్లి వేడుకుంటుంది. వివరాల ప్రకారం తల్లాడకు చెందిన కుసుమ రాజు లక్ష్మి తన కూతురుకు వివాహమైంది. ఇటీవల ఆమె ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతోంది. గుండె, మెదడుకు మధ్యలో ప్రమాదకరమైన రక్త గడ్డ ఉందని, అది రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుందని, దీంతో ఆమె ప్రాణానికి ప్రమాదం ఉందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్ పై వైద్యాన్ని అందిస్తున్నారని, కళ్యాణికి నిరంతరం వెంటిలేటర్ సపోర్టు, ఐరిస్క్ రక్త గడ్డలను కరిగించే ట్రీట్మెంట్ అవసరం ఉందని డాక్టర్లు తెలిపారని ఆమె చెప్పారు. వీటిని రక్త గడ్డలను కరిగించేందుకు ఆపరేషన్ కు సుమారు 10 లక్షలు ఖర్చు అవుతుందని, ఇప్పటివరకు తాము కొంత అప్పులు తీసుకొచ్చి బిడ్డను కాపాడుకున్నామని, ప్రస్తుతం తమ దగ్గర ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిపారు. దాతలు ముందుకొచ్చి నా బిడ్డను ఆదుకోవాలని వేడుకుంటుంది. ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న నా బిడ్డను స్వచ్ఛంద సంస్థలు, సేవా హృదయం ఉన్న వారు ముందుకు వచ్చి కాపాడాలని ఆమె విన్నవిస్తోంది. ఎవరైనా సాయం చేయాలనుకున్న దాతలు అకౌంట్ నెంబర్ 109810011003038.. ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని లక్ష్మి వేడుకుంటుంది.

## కల్లూరు చెరుకు కర్మాగారములో గానుగ ప్రారంభం

- కర్మాగార అభివృద్ధికి రైతులకు కృషి చేయాలి వైస్ ప్రెసిడెంట్ సి హెచ్ నాగేశ్వరరావు



**కల్లూరు నవంబర్ 30 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణ కేంద్రంలో కాకతీయ సిమెంట్ షుగర్ మరియు ఇండస్ట్రీ లిమిటెడ్ యాజమాన్యం సమక్షంలో ఆదివారం ఉదయం పూజా కార్యక్రమం అనంతరం చెరుకు గానుగను వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగేశ్వరావు ప్రారంభించారు. ముందుగా కల్లూరు చెరుకు కర్మాగారము పరిధిలోని చెరుకు రైతాంగమునకు శుభాకాంక్షలు తెలిపారు. సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ 2024-25 గానుగ సీజనులో 47. 887. 122 టన్నుల చెరుకు గానుగాడి 8.74% రికవరీ వచ్చిందని తెలియజేశారు. 2025-26 గాను 27000 టన్నుల 8.9 శాతం రికవరీ సాధిస్తామని అన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రైతుకు ఇచ్చు చెరుకు ధర టన్ను ఒక్కంటికి రూ 3,500/లు నిర్ణయించామని. రైతులు ఇతర పంటలతో పాటు చెరుకు పంటను కూడా విరివిగా పండించి తమ అభివృద్ధి తో పాటు కర్మాగార అభివృద్ధికి దోహదపడగలరని కోరారు. ప్రభుత్వము వరి తోపాటు చెరుకు కూడా 500 బోనస్ మద్దతు ధర ఇస్తే వచ్చే ఏడాది లక్ష టన్నులు 32.9 రికవరీ శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు నాలుగున్నర అడుగుల దూరం బోధలను ఏర్పాటు చేసుకొని ఒంటి కన్ను విత్తనం ఉచితంగా పొందాలని సూచించారు. కార్మికులు నష్టపోకుండా లాభం తెచ్చిపెట్టే పంట చెరుకు ఎటువంటి ఆటు పోటులను చీడ పీడలను తట్టుకొని రైతులకు ఆదాయం అందించే పంట చెరుకు అన్నారు. ఈ అవకాశం రైతులు ఉపయోగించుకొని అధిక విస్తీర్ణము సాగు చేసి అధిక దిగుబడి సాధించడమే కాకుండా అంతర పంటల సాగుచేసుకుని అదనపు ఆదాయము పొందగలరు. చెరుకు అభివృద్ధికై రుణ సదుపాయంగా ఎకరాకు 12000 రూపాయల రుణ ప్రాతిపదికన ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిపై రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు, కుమార్ చంద్ర, శ్రీనివాసర రావు కర్మాగార కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతానికి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయ్యాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్







**మధిర ప్రజా జ్యోతి :** టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ గారి అధ్యక్షతన కల్లూరులో ఘనంగా జరిగాయి ఈ సమావేశాల ప్రారంభ ర్యాలి కల్లూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ గెడ్డంగుల వరకు వందలాదిమంది ఉపాధ్యాయులతో సాగింది. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని గార్లు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తలతో ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించారు జాతీయ పతాకావిష్కరణను కామ్రేడ్ మట్ట శ్రీనివాస రావు, ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని వెంకటేశ్వర రెడ్డి (సివి), టీఎస్ యుటిఎఫ్ జెండాను కామ్రేడ్ కేసి వెంకటేశ్వర్లు ఎగరవేశారు. తదనంతర జిల్లా కమిటీ విస్తృత సమావేశాల్లో గత సంవత్సర కాలంగా చేపట్టిన కార్యక్రమాలు, విద్యారంగ పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాలు తదితర విషయాలపై ఎజెండాను ప్రవేశపెట్టారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమతి చావ దుర్గ భవాని సమావేశాలను ప్రారంభించగా ముఖ్యఅతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ సమావేశాలకు హాజరైన నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. FRS, నివేదికలతో విద్యారంగం బలపడదని అవసరమైన పర్యవేక్షణ రంగాన్ని పటిష్టం చేయాలని అందుకు అవసరమైన రెగ్యులర్ MEO పోస్టులను, DY DEO పోస్టులను నియమించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వర్క్ అడ్జస్ట్మెంట్ లో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య 50 మంది దాటినచోట ఐదుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని, శాస్త్రీయంగా ఈ నిష్పత్తిని పాటిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అందుకు సంబంధించి ఉపాధ్యాయుల కొరత ఇంకా ఉండదని తెలిపారు. 50 మందికి ఐదుగురు ఉపాధ్యాయులను నియమించేందుకు అవసరమైన పోస్టులు సృష్టించి తక్షణమే ఖాళీలు నింపేందుకు ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. వివిధ రకాల నివేదికలు ఎఫ్ఆర్ఎస్ ల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయటం జరుగుతుందని, వీకేంద్రీకరణ పేరుతో ఉపాధ్యాయులు నిలకడగా ఎక్కడా ఒకచోట స్థిరంగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయకుండా గురుకులాలు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో ఇప్పుడున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం -పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా నిలబెట్టేందుకు ఉపాధ్యాయులు నిస్వార్థంగా పనిచేయాలని అన్ని రకాల సబ్జెక్టుల్లో నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయరంగం కదలి రావాలని పిలుపునిచ్చారు. ఉన్న జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చితే ప్రభుత్వ వృదా ఖర్చు తగ్గుతుందని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం తీసుకొచ్చి కులమతాల సామరస్యానికి ముప్పు చేకూరుస్తున్నదని ఇది ముందు ముందు మరింత ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. వృత్తులను ప్రోత్సహిస్తూ కుల వృత్తులే జీవనాధారంగా చేయాలని కేంద్రం కుట్రలు పన్నుతున్నదని తెలిపారు. తదనంతరం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ (ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీమ్) రాష్ట్ర కన్వీనర్ జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనా విధానంలో అశాస్త్రీయతను ప్రోత్సహిస్తున్నదని ఈ అశాస్త్రీయ భావాలను విడనాడి సైంటిఫిక్ టెంపర్ ను విద్యార్థుల్లో పెంచాలని పిలుపునిచ్చారు. కుటుంబ సంక్షేమ నిధి ద్వారా సభ్యుల ఎవరైనా అకాల మరణం చెందితే తక్షణమే ఆరు లక్షల ఆర్థిక సహాయం ఆ నిధి ద్వారా చెల్లిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘంగా ఇది కేవలం యుటిఎఫ్ తోనే సాధ్యమని అన్నారు.

- ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తా: MLA మట్టా రాగమయి

10 సంవత్సరాల నిరంకుశ పాలనలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు గుట్టలుగా పేరుకుపోయి అసహానానికి గురైన సందర్భంలో తమ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కొరకు ఒక ప్రణాళిక ప్రకారం ప్రయత్నిస్తున్నదని ప్రతినెల కొంత బడ్జెట్ను ప్రత్యేకంగా విడుదల చేసి బకాయిలను చెల్లించేందుకు ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు.

సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న టీఎస్ జి ఎల్ ఐ జిఐఎస్, జిపిఎఫ్ సరెండర్ లీవ్ తదితరాలు త్వరితగతిన అందించేందుకు తమ వంతుగా ప్రయత్నం చేస్తానని ఈ మేరకు ముఖ్యమంత్రి గారితో సంప్రదిస్తానని తెలిపారు. ★రిటైర్డ్ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను ఆలస్యం లేకుండా తక్షణమే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తక్షణమే సమస్యను తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాగమయి గారు తెలిపారు పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు పిఆర్సి ల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన వివిధ కార్యకలాపాలపై జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు నివేదికను ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను వల్లం కొండ రాంబాబు, కుటుంబ సంక్షేమ నిధి నివేదికను షేక్ ఉద్దండు షరీఫ్ లు ప్రవేశపెట్టగా హాజరైన వివిధ మండలాల కమిటీ సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాందాస్ ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానాలు: 317 బాధితులందరికీ న్యాయం చేయాలి బకాయిలన్నిటిని తక్షణమే చెల్లించాలి పి ఎఫ్ ఆర్ డి ఎ చట్టాన్ని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి మెరుగైన ఫిట్మెంట్తో ఒకటి ఏడు 2023 నుండి పిఆర్ సి ని అమలు చేయాలి. ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న యూసఫ్ సైదా, కోశాధికారి వల్లంకొండ రాంబాబు జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్ మండవ నర్సయ్య, ధర్మసూద్ నాగేశ్వరరావు, పినపాక సురేష్, కోలేటి నిర్మలా కుమారి, షేక్ నాగూర్ వలి, షేక్ ఉద్దండ్ షరీఫ్, అనుమోలు కోటేశ్వర రావు, గూగులోత్ రామకృష్ణ, కట్టా పద్మ, దాసరి ఉమామహేశ్వర రెడ్డి, కోడిశాన విజయ్ కుమార్, పెండ్యాల ప్రశాంతి, నారపోగు సుధాకరరావు మరియు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి విచ్చేసిన వందలాది మంది సంఘ సభ్యులు, కార్యకర్తలు, నాయకత్వం హాజరుతో ఘనంగా జరిగాయి.

## సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్థులు ఆందోళన

**వైరా ప్రజాజ్యోతి నవంబర్ 30:** వైరా మండల పరిధిలో సిరిపురం (కనక గిరి) గ్రామంలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని గ్రామస్తులు నిరసన తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా టవర్ల నిర్మాణం జరుగుతుండడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం వల్ల వృద్ధులు, చిన్నారులు, గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపి చర్మ సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక పంచాయతీ సెక్రెటరీ కి మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణ జరిపించి నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులు వినతిపత్రంతో కోరారు.



## గ్రామ రాశి భూములను వెలికి తీయండి:సబ్ కలక్టర్"



**వేంసూరు,నవంబర్30( ప్రజాజ్యోతి )న్యూస్:** వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో గల గ్రామరాశి భూమి ఆక్రమణకు గురవుతున్నందున కాపాడే దానికి రెవిన్యూ అధికారులు ట్రెంచ్ వేస్తున్నారు.అట్టి పనులను కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సర్వే నంబర్ 91 లో గల 135 ఎకరాల భూమికి సరిహద్దులు నిర్ణయించి నాలుగడుగుల లోతు,మూడడుగుల వెడల్పుతో కూడిన కాలువ తవ్వుతున్నారు.ఇతర సర్వే నంబరు లో భూములు కూడా వెలికితీయాలని సర్వేయర్ ను అజయ్ కోరారు.

## నీలాద్రి అర్బన్ పార్కులో జింక మృతి



**సత్తుపల్లి నవంబర్30(ప్రజా జ్యోతి)** పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్కులో ఫెన్సింగ్ దాటే క్రమంలో ఓ జింక మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వాకర్స్ తెలి పిన వివరాలు ప్రకారం పార్కులోని జింక ఫెన్సింగ్ దాటే క్రమంలో,జింక కాలు ఫెన్సింగ్ లో ఇరుక్కుపోవటంతో అటు ఇటు పోరాడి తట్టుకోలేని పరి స్థితిలో గుండెపోటుకు గురై మృతి చెంది ఉంటుందని అటవీశాఖ సిబ్బంది తెలిపారు. వాకర్స్ అటవీ సిబ్బందికి తెలియజేయడంతో ఆ స్థలానికి వెళ్లి దానిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు, పంచనామా చేసి ఖననం చేశారు.

## భరణిపాడు గ్రామంలో వృద్దులకు దుప్పట్లు పంపిణి

♦ **సమాజసేవే జీవిత లక్ష్యం -బోయ ప్రసాద్**







**వేంసూర్ నవంబర్ 30 ప్రజాజ్యోతి** భరణిపాడు గ్రామంలో వృద్దులకు దుప్పట్లు కార్యక్రమం జరిగింది సమాజసేవలో తన జీవితం కొనసాగతుంది అని బోయ ప్రసాద్ అన్నారు ప్రతి సంవత్సరం వృద్ధులుకు దుప్పట్లు వితంతులకు చీరలు పంచుతున్నారు మానవసేవే మాధవసేవ మరియు నిజమైన భక్తి అంటే ఇలాంటి వారికీ సహాయం చేయటమే అని అన్నారు గ్రామంలో చలివేంద్రం, ఏర్పాటు చేయటం మంచి నీరు బోరు వేయించటం ఇలాంటి గొప్పపనులు అనేకం చేస్తు న్నారు ప్రతి ఒక్కరు బాగుండాలి అభివృద్ధి చెండాలనే ఆశ తనకు ఉందన్నారు లేమిలో కూడా సహాయం చేసే వారే గొప్పవారు అన్నారు ఈ కార్యక్రమంలో మందపాటి చిన్న మాధవరెడ్డి పరగడుపు అప్పారావు, వీరయ్య జూన్ పీటర్ మొద లైన వారు పాల్గొన్నారు

## కరుణగిరి చర్చిని దర్శించుకున్న తల్లాడ రియల్ ఎస్టేట్ యజమానులు..



**తల్లాడ, నవంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కరుణగిరి చర్చిని తల్లాడ శ్రీ లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ యజమానులు దర్శించుకున్నారు. రియల్ ఎస్టేట్ యజమానులు పొన్నం కృష్ణయ్య, బోనాసి శ్రీనివాసరావు, నల్లగట్ల శ్రీను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వ్యాపార రంగంలో దినదినాభి వృద్ధి చెందాలని ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశా జనకంగా కొనసాగుతుందని, ముమ్ముందు కూడా మంచిగా ఉండాలని ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా గతంలో జమలాపురం వెంకటేశ్వరస్వామిని కూడా వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలక్టర్"



**వేంసూరు,నవంబర్30( ప్రజాజ్యోతి )న్యూస్:** వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు,కుంచపర్తి తదితర గ్రామాలలో గల ఐకెపి,సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.రాజకీయాలతీతంగా ధాన్యం కాటాలు వేయాలని తెలిపారు.నేటి నుండి రెండు రోజులపాటు తుపాను ప్రభా వంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని రైతులు తమ ధాన్యాన్ని టార్పాల్ వేసి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు. తహశీల్దార్ మాణిక్ రావు, వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్,రెవిన్యూ అధికారులు, జి.పి.ఓ.లు, ఐకెపి, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు మండలం ఫోటోగ్రాఫర్స్ ఆత్మీయ సమ్మేళనం



**కల్లూరు నవంబర్ 30 ప్రజా జ్యోతి** కల్లూరు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .వన భోజనాల వేడుకల్లో కుటుంబ సభ్యులతో పిల్లలు పెద్దలు సరదాగా సమయం గడిపారు. మండల పరిధిలోని మామిడి తోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రా ఫర్లు కలిసి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ భోజనాలతో కూడిన ఈ వేడుక పాల్గొన్న అందరినీ ఉత్సాహంగా మార్చింది. అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు,పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమం వలన మా వృత్తిపరమైన ఒత్తిళ్ల నుంచి విముక్తి ఇచ్చి, బంధాలను మరింత బలోపేతం చేసింది అని. ఫోటోగ్రాఫీ రంగంలో మనం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అని తెలిపారు. మండలం లోని వివిధ స్టూడియోల నుంచి చేరుకున్న సభ్యులు గ్రూప్ ఫోటోలు, క్యాండిడ్ షాట్లు తీసుకుంటూ స్వంత వృత్తిని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల ఫోటోగ్రాఫర్ల మధ్య ఐక్యత, స్నేహం పెరుగుతుందని స్థానిక ప్రజలు కూడా ఈ సందర్భాన్ని ప్రశంసించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## బిఆర్ఎస్ నుంచి సిపిఐలోకి 75 కుటుంబాలు చేరిక....

♦ **పార్టీ కండువలను కప్పి ఆహ్వానించిన మౌలానా, దండి , పుచ్చకాయల....**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం బిఆ ర్ఎస్ నుంచి 75 కుటుంబాలు ఆదివారం సిపిఐ లో చేరాయి. వీరు బిఆర్ఎస్ మండల నాయకుడు కళ్లెం సీతయ్య ఆధ్వర్యంలో సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ చొరవతో వచ్చారు. పార్టీలో జాయిన్ అయిన వారికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకా యల కమలాకర్ పార్టీ జెండాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా పార్టీలో జాయిన్ అయినా కళ్లెం సీతయ్య, బొమ్మిల ముత్తయ్య ,కృష్ణ , ఉబీది కొరవి, అలెటి వెంకన్న, కళ్ళెం ఉప్పలయ్య , వెంకటమ్మ మాట్లాడారు... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ చేస్తున్న పాలన అభివృద్ధికి ఆకర్షితులై తమతో పాటు తమ కుటుంబాలు చేరినట్లు తెలిపారు. బలమైన సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేలా సైనికుల పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ అన్నమ్మ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం గ్రామ అభివృద్ధి ప్రదాత దుండేటి వీరారెడ్డి..

♦ **సర్పంచ్ బరిలో సతీ మణి శాంతాకుమారి..**



**తల్లాడ, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** తల్లాడ మండలంలోని గొల్ల గూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా దుండేటి శాంతకుమారి పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి సతీమణి శాంతకుమారి బరిలో ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన ఆయన గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టిందంటే అనేకమంది ముఖ్య నాయకులతో మాట్లాడి గ్రామానికి నిధులు తీసు కొచ్చి అభివృద్ధి చేశారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగు లేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో ప్రత్యేక సంబంధాలు కలిగి ఉండి రాజకీయాల్లో తనదైన శైలిలో వీరారెడ్డి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. డిసెంబర్ మూడో తేదీన గ్రామ స్తులందరితో కలిసి పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహం దుప్పట్ల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ఆనంద నిలయంలో నూకారపు సాయి తేజ్ చౌదరి ప్రథమ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆది వారం ఖమ్మంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఆనంద నిల యంలో నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతుల కుమారుడు సాయి తేజ్ జ్ఞాప కార్థం తల్లి తండ్రులు నూకారపు కోటేశ్వరరావు, వాణి చేతులమీదుగా విద్యా ర్థులకు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి మనోజ్ కుమార్, కోపూరి నాగమణి, సాహితీ, హెచ్ డబ్ల్యు ఓ జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.